దొడ్డు రకానికే మొగ్గు

- తెగులు తక్కువ..దిగుబడి అధికం
- ఆసక్తి చూపుతున్న మండల రైతులు
- యాసంగిలో 7,500 ఎకరాల్లో దొడ్డురకం సాగు


రాచాపూర్‌లో సిద్ధం చేసిన పొలం

లక్ష్మణచాంద: యాసంగిలో మండల రైతులు దొడ్డు వరిసాగుకే మొగ్గుచూపుతున్నారు. తెగులు తక్కువ, దిగుబడి ఎక్కువ ఉండడంతో వీటి సాగుకే ఆసక్తి చూపుతున్నారు. మండల వ్యాప్తంగా కనకాపూర్, లక్ష్మణచాంద, పీచర మూడు క్లస్టర్లలో కలిపి మొత్తం 7,500 ఎకరాల్లో దొడ్డురకం సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. రైతులు ఇప్పటికే దుక్కులు దున్నడం ప్రారంభించారు. రాచాపూర్, లక్ష్మణచాంద, పీచర, పొట్టపెల్లి(కె), చామన్‌పెల్లి, చింతల్‌చాంద తదితర గ్రామాల్లో నారుమడులు సిద్ధం చేశారు.

సన్నాలకు బోనస్ ప్రకటించినా..

రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించినా యాసంగి సీజన్‌లో వెయ్యి ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. వానాకాలంలో సన్న, దొడ్డు రకాలు సాగు చేశారు. పంట దిగుబడి బాగా వచ్చింది. అయితే సన్నాల సాగుకు కాలం ఎక్కువ కావడం, తెగుళ్ల ఆశించడం, దిగుబడిపై అధిక ప్రభావం చూపుతుంది. దీంతో చాలామంది రైతులు దొడ్డు రకం సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

దొడ్డు రకాలు

ఎంటీయూ 1153, 1156, ఎంటీయూ 1010, కేఎస్ఎం(కూనారం) 118, జేజీఎల్ 24423 రకాలు ఉన్నాయి. వీటితో మంచి దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు.

నారు పోశాం



వానాకాలం వరి పంట కోతలు పూర్తయ్యాయి. యాసంగి సాగు కోసం చేలను ఇప్పటికే దుక్కి దున్ని సిద్ధం చేశాం. రెండు రోజుల క్రితం నారు పోశాను.

– ముత్యం, యువ రైతు, పీచర

రెట్టించిన ఉత్సాహంతో



వానాకాలంలో వరి పంట దిగుబడి బాగా వచ్చింది. రెట్టించిన ఉత్సాహంతో యాసంగిలో దొడ్డు రకం సాగుకు సిద్ధమయ్యాం. కూనారం 118 విత్తనాలు కొనుగోలు చేసి వేశాం.

– మెరుగు శ్రీనివాస్, రైతు, లక్ష్మణచాంద

సలహాలు తీసుకోవాలి



యాసంగిలో రైతులు వచ్చేనెల 15 వరకు వరి నారు పోసుకోవాలి. లేత నారును నాటు వేయాలి. నారు పోసిన తర్వాత 28 రోజుల లోపు నాట్లు వేసుకోవాలి. సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

– వసంత్‌రావు, ఏవో

క్లుప్తంగా

ప్రొసీడింగ్‌లు అందజేత


ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్: భైంసాలోని మేదరి సంఘ భవన నిర్మాణ కోసం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మంగళవారం సభ్యులకు రూ. 2.50లక్షల ప్రొసీడింగ్‌లు అందజేశారు. దేగాం గ్రామంలో తన నివాసంలో వీటిని అందించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రాము, మేదరి సంఘం సభ్యులు గంగాధర్, శ్రీనివాస్, గోపాల్, గణేశ్, జగదీశ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా..


బాధితులకు ప్రొసీడింగ్‌లు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్

భైంసాటౌన్: ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందినవారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏఎంసీ చైర్మన్ సింధే ఆనంద్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన సట్ల నరేశ్, తిమ్మాపూర్‌కు చెందిన సుధాకర్ ఇటీవల గల్ఫ్‌లో మృతి చెందగా, వారికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల పరిహారం మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో మృతుల కుటుంబసభ్యులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీ బూత్ నూతన కార్యవర్గాలు


గోసంపల్లెలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె, కొత్తపేట్, సుర్జాపూర్ గ్రామాల్లోని బీజేపీ బూత్ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నామని మండల అధ్యక్షుడు టేకు ప్రకాశ్ తెలిపారు. గోసంపల్లెలోని 189వ బూత్ అధ్యక్షుడిగా నేరెళ్ల రాజేందర్, కార్యదర్శిగా సింగం వెంకటేశ్, 190వ బూత్ అధ్యక్షుడిగా మోతె రవీందర్, కార్యదర్శిగా గడ్డం సాయికుమార్ ఎన్నికయ్యారు. కొత్తపేటలోని 193వ బూత్ అధ్యక్షుడిగా బుర్ర నరేశ్, కార్యదర్శిగా తిరుపతి, సుర్జాపూర్‌లోని 247వ బూత్ అధ్యక్షుడిగా మంగ్లారపు మహేందర్, కార్యదర్శిగా బూసి నితిన్, 248వ బూత్ అధ్యక్షుడిగా రేండ్ల శంకర్, కార్యదర్శిగా పి.నాగేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు తోకల బుచ్చన్న, ఉపేందర్, రాజేశ్వర్, కాలేరి రాజేందర్, విలాస్, రవి, భూమన్న, రాజ్‌కుమార్, అశోక్, బుచ్చన్న, రాజు, రవి, మహేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే


కుంటాల: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో లింబాద్రి

కుంటాల: మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్ తెలిపారు. మంగళవారం ఈ సర్వేను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

తానూరు: గ్రామాల్లో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. గ్రామాల్లో మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీవో నసిరొద్దీన్ సూచించారు.

పోలింగ్ కేంద్రాల మ్యాప్‌లపై అభ్యంతరాలు తెలపాలి

ఖానాపూర్: మండలంలోని గ్రామపంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాప్‌లపై అభ్యంతరాలు తెలిపాలని ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పోలింగ్ కేంద్రాల మ్యాప్‌లను మంగళవారం ప్రదర్శించారు. సీడీపీవో సరిత, కార్యదర్శుల ఉన్నారు.

ఓటరు తుదిజాబితా ప్రదర్శన

కుంటాల: మండలంలోని 15 పంచాయతీల్లో ఓటరు తుది జాబితాను అధికారులు ప్రదర్శించారు. ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్ ఉన్నారు.

రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి


భైంసాటౌన్: నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఖానాపూర్: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న జాన్సన్‌నాయక్

భైంసాటౌన్: వికారాబాద్ జిల్లా లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమేకాకుండా వారికి బేడీలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్తలు విలాస్ గాదేవార్, కిరణ్ కొమ్రేవార్, లోలం శ్యాంసుందర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పాశవికంగా వ్యవహరిస్తోందన్నారు. రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై థర్డ్ డిగ్రీ హేయమైన చర్య

ఖానాపూర్: లగచర్ల ఘటనలో రైతులకు బేడీలు వేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నాయకులతో కలిసి మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్న నిరసన తెలిపారు. జాన్సన్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పాలన వైఫల్యంతోనే రైతులపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. రైతుల పంట భూములు లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందన్నారు. నాయకులు రాజగంగన్న, రాజు, ఖలీల్, వాల్‌సింగ్, సుమన్, గజేందర్, చంద్రహాస్, సుమిత్, సరోజ, నసీర్, ఇర్ఫాన్, ప్రశాంత్‌రెడ్డి, మెహరాజ్, తిరుమలేశ్, అర్షద్, అమర్‌సింగ్, మల్లేశ్, దర్మరాజు, రామారావు, శేఖర్ తదితరులు ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతునేస్తం సద్వినియోగం చేసుకోవాలి


వీసీలో పాల్గొన్న రైతులు, అధికారులు

లక్ష్మణచాంద: అన్నదాతలు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో వసంత్‌రావు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో హైదరాబాద్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి మంగళవారం శాస్త్రవేత్తలు వీసీ ద్వారా వివిధ రకాల పంటల సాగుపై సలహాలు సూచనలు, అధిక దిగుబడి సాధించే పద్ధతులను రైతులకు వివరించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, నానో యూరియా, సేంద్రియ వ్యవసాయం తదితర వాటిపై అవగాహన కల్పిస్తారని ఏవో వసంత్ తెలిపారు. ఏఈవోలు పవిత్ర, సుశ్మిత, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన

సోన్: మండలంలోని సంఘంపేట్‌లో హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం ప్రత్యేక పూజ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాల దాత, రేకుల షెడ్డు కోసం మాజీ సర్పంచ్ భూమారెడ్డి రూ.3 లక్షలు విరాళంగా అందించారు. బుధవారం నవగ్రహ, ధ్వజస్తంభ, ప్రతిష్ఠాపన ఉంటుందని తాజా మాజీ సర్పంచ్ విలాస్ తెలిపారు. వీడీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, లింగన్న, శ్రీనివాస్, గంగన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

ముథోల్: ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. షర్మిల అభిమాని ఎస్‌కే నాజిమ్ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో కేక్ కట్ చేశారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

లోకేశ్వరం: మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ మంగళవారం సన్మానించారు. ఆయన వెంట నాయకులు అర్ష ప్రసాద్, భోజన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగాధర్, సోంనాథ్ ఉన్నారు.

సరుకులు పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని బిలోలి గ్రామంలో సాయన్న కుటుంబానికి మంగళవారం మాఅమ్మ–నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు మంగళవారం నిత్యావసర సరుకులను అందజేశారు. సాయన్న అద్దెకుంటున్న రేకుల షెడ్ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామానికి చెందిన శ్రీరామ యూత్ సభ్యులు రూ.5వేలు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మాజీ సర్పంచులు ముత్తన్న, నర్సింగ్‌రావు, నాయకులు రవీందర్‌రావు, శ్రీనివాస్‌రావు, జలంధర్, గంగన్న ఉన్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్ దినోత్సవం

ముథోల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం జాతీయ పెన్షనర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ పెన్షనర్ రాజేశ్వర్ రావు, దేవారెడ్డి, శంకర్, జానకీరామయ్యలను సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి సన్మానించారు. ఎస్టీవో జయరాజ్, తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కుంటాల: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం అశోక్ పేర్కొన్నారు. లింబా(కె) గ్రామంలో మంగళవారం గ్రామైక్య సంఘ సమావేశం నిర్వహించారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. సీసీ కవిత, వీవో అధ్యక్షురాలు బేబి, వీవోఏ సౌమ్య, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న యువకులు

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన పలువురు యువకులు వారి బంధుమిత్రుల ద్వారా సేకరించిన రూ.1,08,000 విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సింగాపూర్ రాజన్న, గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, తదితరుల సమక్షంలో అందించారు. యువకులు అడిదెల సాయిశరత్, కారింగుల హరిసుతన్, బక్కశెట్టి కార్తీక్, సూరారపు రాజ్‌కుమార్, వడ్లూరి వికార్, అడిదెల రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కుంటాల: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్(ఎంఎస్పీ) మండల ఇన్‌చార్జి కత్తిబాబు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎంపెల్లి మానాజీ, ఉపాధ్యక్షుడిగా కొత్తూరు భోజన్న, కోశాధికారులుగా బర్కుంట ముత్యం, పత్తిరి శివయ్య, బిడుదుల మహేందర్, ప్రధాన కార్యదర్శులుగా తెడ్డు రమేశ్, బిడుదుల నరేశ్, గౌరవ సభ్యులుగా మేకల శ్రీనివాస్, చింతకుంట చిన్నయ్య, బర్కుంట భూషణ్, తెడ్డు ముత్యం, ఎంపెల్లి నవీన్, ఎంపెల్లి కర్రె గజ్జారాం ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను మండల ఇన్‌చార్జి సన్మానించారు.

ఎంఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా మహాసభ జయప్రదం చేయండి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భైంసాటౌన్: జిల్లాకేంద్రంలో ఈనెల 21న నిర్వహించే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్‌ఎఫ్) ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గకరణపై సుప్రీంతీర్పును అమలు చేయకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తోందని, ఇది మాదిగ, ఉపకులాలను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వంపై పోరాటాలకు మాదిగ విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. నాయకులు సంజీవ్, సాయిచంద్, నందకుమార్, శంకర్, సాయినాథ్, సతీశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'కేజీబీవీలోకి అనుమతి లేదు'

లక్ష్మణచాంద: రాష్ట్రవ్యాప్తంగా కొన్నిరోజులుగా పలు కేజీబీవీ పాఠశాల, కళాశాలలో ఫుడ్‌పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాలతో పదిరోజులుగా మండల కేంద్రంలోని కేజీబీవీలోకి టీచర్లు మినహా ఎవరిని అనుమతించడం లేదు. లోనికి అనుమతి లేదని కేజీబీవీ గేటుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఎస్వోను సంప్రదించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లెక్సీ ఏర్పాటు చేశామన్నారు.

ఒంటి కాలిపై కూర్చొని నిరసన

కడెం: ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు ఒంటి కాలిలపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న తమను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం

- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


పోషకాహార కిట్లు అందజేస్తున్న ఫైజాన్ అహ్మద్

లక్ష్మణచాంద: వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన రూ.24 వేల విలువ గల పోషకాహార కిట్లను అడిషనల్ కలెక్టర్ మంగళవారం 24 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న 24 మంది పిల్లలను సంస్థ సభ్యులు గుర్తించి వారికి ఆరునెలలుగా ప్రతినెల రూ.వెయ్యి విలువ చేసే పోషకాహార కిట్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధ, సూపర్‌వైజర్ భాగ్యవతి, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ బ్రహ్మన్న తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానం.. ఆరట్టు ఉత్సవం


ఉత్సవమూర్తి ఊరేగింపు నిర్వహిస్తున్న మాలధారులు


మంగళహారతులతో పాల్గొన్న మహిళలు

భైంసాటౌన్: పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి మంత్రి సాయినాథ్ ఆధ్వర్యంలో స్థానిక కిసాన్ గల్లీలోని అన్నపూర్ణ క్షేత్రం నుంచి అయ్యప్ప ఉత్సవ మూర్తి ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప మాలధారుల అయ్యప్ప నామస్మరణ, మహిళల మంగళహారతుల నడుమ పలు వీధుల గుండా స్వామివారి ఉత్సవమూర్తిని ఊరేగించారు. మాలధారులు ఉత్సాహంగా స్వామివారి కీర్తనలు చేస్తూ నృత్యాలు చేశారు. శోభాయాత్రగా స్థానిక గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్దకు చేరుకుని అక్కడ స్వామివారి ఉత్సవమూర్తికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ


తానూరు: పూజలు చేస్తున్న అయ్యప్ప భక్తులు

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలో మహాదేవున్ని ఆలయ ప్రాంగణంలో సామూహికంగా అయ్యప్ప మహా పడిపూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సునీల్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగింది. మండలాల నుంచే కాక మహారాష్ట్ర నుంచి అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించారు.

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్‌లో నారికేళ గురుస్వామి నివాసంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. గురుస్వామి పిసుపాటి పాపారావు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

మామడ: న్యూసాంగ్వి గ్రామంలో మంగళవారం అష్టదశ అయ్యప్ప మహాపడిపూజను నిర్వహించారు. భక్తుడు రాజేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన పూజలో పలువురు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

విద్యార్థులకు పరామర్శ

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) మైనార్టీ గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు గురై నిర్మల్ ఏరియాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. అనంతరం గురుకులానికి చేరుకుని విద్యార్థులను కలిసి, ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ప్రకాశ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మాజీ కౌన్సిలర్ రఫీ అహ్మద్‌ఖురేషీతోపాటు మహ్మద్ ఉస్మానుద్దీన్, సయ్యద్ అత్తరుద్దీన్, ఫెరోజ్, షేక్ షాదుల్లా ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఓదార్పు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లెకి చెందిన కరిపె దయాకర్ తల్లి రాజవ్వ మంగళవారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ పరామర్శించారు. అంతకముందు పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరమణ తండ్రి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబాన్ని ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకుడు కేహెచ్ ఖాన్ తండ్రి హబీబ్ ఖాన్ అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు రాజగంగన్న, సుమన్, వాల్‌సింగ్, కలీల్, రాజు, మెహరాజ్, అర్షద్, లక్ష్మణ్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


విద్యార్థులకు అహగాహన కల్పిస్తున్న ఎస్సై రమేశ్

తానూరు: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేశ్ సూచించారు. మండలంలోని ఎల్వి జెడ్పీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచితులు వాట్సప్‌లో లింక్‌లు పంపితే ఓపెన్ చేయొద్దన్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థినులు గుర్తు తెలియని వ్యక్తుల బైక్‌లపై వెళ్లొద్దని సూచించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు మాధవ్ రావ్ సుదర్శన్, సుజాతదేవి, శిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్


ఏఎన్ఎంలతో ఎస్సై రాహుల్ గైక్వాడ్

ఖానాపూర్: తమను రెగ్యులర్ చేయడంతోపాటు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ కాంట్రాక్ట్ ఏఎన్ఎం అసోసియేషన్ పిలుపుమేరకు హైదరాబాద్‌లోని కమిషనరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న ఏఎన్ఎంలను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఎస్సై రాహుల్ గైక్వాడ్ వారిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చంద్రకళ, యోత్స్నా, పద్మ, గంగామణి, స్వాతి, కమల, తదితరులు ఉన్నారు.